# ఎర్ల భాగ్యలక్ష్మి కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్







బోథ్ /డిసెంబర్ 014 (జర్నలిస్ట్ వార్త):

బోథ్ మండలం సోనాల గ్రామానికి చెందిన ఎర్ల గంగారాం లక్ష్మి గార్ల కుమార్తె, ఎర్ల భాగ్యలక్ష్మి కి ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ సాధించింది.ఎర్ల భాగ్యలక్ష్మి ప్రాథమిక విద్యాభ్యాసం స్వగ్రామం సోనాల లోని ఉషోదయ పాఠశాల, ఉన్నత విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాల సోనాల, డిగ్రీ చాణక్య కళాశాల నిర్మల్,పీజీ నిజాం కళాశాల, హైదరాబాద్ లో పూర్తి చేశారు. తర్వాత సెట్ నెట్ అర్హత సాధించి, పీహెచ్డీ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదివారు. పీహెచ్డీ ఆదిలాబాద్ జిల్లా కథలు – పరిశీలన అనే అంశం పై ఆచార్య ఎలే విజయ లక్ష్మీ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు.అందుకు గాను ఎర్ల భాగ్యలక్ష్మి కి ఉస్మానియా యూనివార్సిటీ డాక్టరేట్ ను అందించారు.

ఈ సందర్భంగా ఎర్ల భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చదువే దైవంగా ప్రతి విద్యార్థి ముందుకు పోవాలన్నారు. చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదువాలని సూచించారు. తన పరిశోధనకు సహకరించిన ఆచార్యులకు, ఆదిలాబాద్ జిల్లా రచయితలకు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ఆచార్య చింతకింది కాశీం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ ఆచార్యులు, కుటుంబ సభ్యులు, బందుమిత్రులు, ఆదిలాబాద్ జిల్లా రచయితలు ఎర్ల భాగ్యలక్ష్మి కి అభినందనలు తెలియజేశారు.




# డైట్ చార్జీలను నూరుశాతం అమలు చేయాలి

## -అడిషనల్ కలెక్టర్ శ్యామలదేవి







బోథ్ /డిసెంబర్ 014 ( జర్నలిస్ట్ వార్త ):
రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలను అన్ని పాఠశాలల్లో నూరుశాతం అమలు చేయాలని , మెనూను ప్రతి పాఠశాలలో పాటించాలని అడిషనల్ కలెక్టర్ శ్యామలదేవి మండల స్పెషల్ ఆఫీసర్ వాజీద్ అలీ ఎంపీడీఓ ఎల్ రమేష్ ప్రిన్సిపాల్ సంగీత ఆదేశించారు.శనివారం బోథ్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో డైట్ చార్జీల పెంపు, కామన్ మెనూ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి అడిషనల్ కలెక్టర్ భోజనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 40 శాతం డైట్ చార్జీల చార్ట్ ను ఆవిష్కరించారు.
విద్యార్థులను ఉద్దేశించి అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఇంత పెద్ద మొత్తంలో డైట్ చార్జీలను ఎప్పుడు పెంచలేదని, సరైన వంట సామాగ్రి లేక వంట ఏజెన్సీలు ,వంట మనుషులకు ఇబ్బందులు ఉండేవని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి 40% డైట్ చార్జీలు పెంచడం జరిగిందని చెప్పారు. , ఎలాంటి సాకులు చెప్పకూడదని, ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె ఆదేశించారు. ప్రతి పాఠశాల వద్ద డైట్ చార్జిల వివరాలు, ప్రతిరోజు విద్యార్థులకు అందించే భోజనం మెనూ వివరాలను అందరికీ కనిపించే విధంగా తప్పనిసరిగా ప్రదర్శించాలని చెప్పారు.
పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ముఖ్యంగా ప్రతి విద్యార్థి ఆరోగ్య ప్రొఫైల్స్ పై దృష్టి పెట్టాలన్నారు. ఎవరికైనా ప్రత్యేక ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వైద్యుల దృష్టికి ,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె చెప్పారు. కలెక్టర్ విద్యార్థులకు పరిశుభ్రత, చదువు తదితర అంశాలపై సూచనలు చేశారు. వివిధ సబ్జెక్టులపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. గతంలో తాను ఇదే పాఠశాలను



తనిఖీ చేసినప్పటికీ ఇప్పటికీ ఎంతో మార్పు వచ్చిందని, ఇందుకు ప్రిన్సిపల్ తో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిల ను అభినందించారు. పాఠశాలలో ఫుడ్ సేఫ్టీ కమిటీ నిరంతరం భోజనాన్ని తనిఖీ చేయాలని, ఏ ఒక్కరు కలుషిత ఆహారం కారణంగా ఇబ్బంది పడకుండా చూసుకోవాలన్నారు.కార్యక్రమంలో
మండల ప్రత్యేక అధికారి, వాజీద్ అలీ ఎంపీడీవో ఎల్ రమేష్ ప్రిన్సిపల్ సంగీత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలికల హాస్టల్ ను సందర్శించిన

# మున్సిపల్ కమీషనర్, చైర్ పర్సన్





వర్ధన్నపేట/డిసెంబర్014 (జర్నలిస్ట్ వార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ గురుకులాలు,సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు డైట్ అండ్ కాస్మోటిక్ చార్జీలు పెంమించిన సందర్భంగా శనివారం వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ సుదీర్ కుమార్, చైర్ పర్సన్ అంగోతు అరుణ వర్ధన్నపేట లోని ఎస్సి హాస్టల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ సర్కార్ హాస్టల్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కామన్ డైట్ మెనూ ప్రకారం 40 శాతం చార్జీలు పెంచినందుకు శనివారం నుండి అమలు



అవుతుందని గుర్తు చేశారు. హాస్టల్ లోని వంటగది, స్టోర్ రూమ్ లను తనిఖీ చేసి పిల్లలతో కలిసి భోజనం భోజనం చేశామన్నారు.



ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వినాయేందర్ రెడ్డి, హాస్టల్ సిబ్బంది, హాస్టల్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత





రాయపర్తి/ డిసెంబర్0 14( జర్నలిస్ట్ వార్త): మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన చేనబోయిన యాకయ్య తల్లి చేన్నబోయిన శంకరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేసిన 50 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులను తాజా మాజీ సర్పంచ్ బొనగిరీ ఎల్లయ్య బాధిత కుటుంబానికి అందజేశారు. సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ నిరుపేదలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేసే మంచి మనసున్న వ్యక్తి మనసున్న మారాజు పారుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాధిత కుటుంబ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేనబోయిన యాకయ్య,కత్తి సోమన్న, గిరుక సురేష్,ఎండీ అన్వర్,అన్వేష్,రాంపల్లి రాజాలు,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సీసీ కెమెరాలు ఏర్పాటు



రాయపర్తి /డిసెంబర్0 14(జర్నలిస్ట్ వార్త):మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామంలో అతి పురాతన కాలంలో నిర్మించబడ్డా స్వయ%శీ% భక్త శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భద్రత ప్రమాణాల దృష్ట్య సి.సి కెమెరా లను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేయనున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధి ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ అన్నారు. శనివారం ఆయన గ్రామస్తులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో దొంగలు తిరుగుతున్నారని సమాచారం మేరకు గ్రామస్తుల కోరిక మేరకు సొంత ఖర్చులతో మూడు సీసీ కెమెరాలు, ఒక డివిఆర్ ఒక మానిటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పార్టీల్లో కతీతంగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ పనిచేస్తున్నట్లు తెలిపారు.ప్రతి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నమని అన్నారు. ముఖ్యంగా గ్రామ దేవతల గుళ్ళకు ప్రహరీ గోడ నిర్మాణం పలు గ్రామాలలో విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు గూబ యాకమ్మ, భీష్మ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజవేల్లి ప్రసాద్,ఎండీ యూసుఫ్, చెరుకు రవి, తోట బిక్షపతి,ఉపేందర్, పున్నం కుమారస్వామి, పున్నం సతీష్, అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఝాన్సీ రెడ్డి పరామర్శ



రాయపర్తి/ డిసెంబర్ 14(జర్నలిస్ట్ వార్త): మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య సతీమణి మాజీ డిసిసిబి డైరెక్టర్ చిర్ర ఉప్పలమ్మ గత కొద్దిరోజులుగా పక్షవాతంతో బాధపడుతూ చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం బాధిత కుటుంబ సభ్యులను పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరాజేందర్ రెడ్డి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అద్యక్షులు జాటోత్ హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీరాజేందర్ రెడ్డి



రాయపర్తి/డిసెంబర్0 14(జర్నలిస్ట్ వార్త):
మండలం పేరికేడు గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేఖరి బొమ్మేర యాదగిరి–అలివేలు మంగమ్మ ల కూతురు తేజశ్రీ – సిద్ధార్థ ల వివాహం కిష్టాపురం ఎక్స్ రోడ్డు లోని వీ ఆర్ గార్డెన్ లో జరుగగా శనివారం వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమా%శీ%డ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు జాటోత్ హమ్య నాయక్, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమా%శీ%డ్ల తిరుపతి రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మాచర్ల ప్రభాకర్ రెంటాల గోవర్ధన్ రెడ్డి,పెండ్లి మహేందర్ రెడ్డి, నాయకురాలు వనజారాణి తదితరులు పాల్గొన్నారు.

